హామీల అమలుకే 'ప్రజా పాలన'

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గుండన్నపల్లి ప్రజా పాలనలో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సత్యం, అధికారులు

బోయినపల్లి, జనవరి 5: ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేసేందుకే ప్రజాపాలన నిర్వహిస్తున్నామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం బోయినపల్లి మండలం గుండన్నపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర మహిళల కళ్లల్లో సంతోషాన్ని చూడడానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రెండు గ్యారెంటీలను అమలు చేశారన్నారు. మిగిలిన నాలుగు గ్యారెంటీలను విజయవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. రానున్న రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. వంద శాతం ప్రజలకు ప్రజాపాలన ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఎంపీపీ వేణుగోపాల్, ఎంపీటీసీ ఉపేందర్, ఉపసర్పంచ్ ఐలయ్య, జడ్పీ సీఈవో గౌతం రెడ్డి, ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో రాజేందర్ రెడ్డి , ప్రణీత, వన్నెల రమణారెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ : వట్టెంలలో ప్రజాపాలన దరఖాస్తు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్/కోనరావుపేట/రుద్రంగి, జనవరి 5: సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అభయహస్తం ఆరు గ్యారెంటీలను ఆమలు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. అధికారులు ఓపికతో దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం వట్టెంల, కోనరావుపేట మండలం మల్కపేట, జరిగిన ప్రజాపాలన కార్యక్రమాలకు హాజరై మాట్లాడారు. ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో రాంరెడ్డి, ఎంపీటీసీ రంగు వెంకటేశ్ గౌడ్, ఉపసర్పంచ్ మల్లేశం, డైరెక్టర్ రాజయ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ ఆరె లత, డీటీ సత్యనారాయణ, ఉపసర్పంచ్ అంజయ్య, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు ఫిరోజ్ పాషా తదితరులు ఉన్నారు. రుద్రంగి మండలం వీరునితండాలో ప్రజాపాలనలో నిజామాబాద్ డీసీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్ మేన, ఎంపీడీవో శంకర్, అధికారులు పాల్గొన్నారు.

'మానాల'ను అభివృద్ధి చేస్తాం

రుద్రంగి, జనవరి 5: మానాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. నాయకులు ఆయనను గజమాలతో సన్మానించారు. ఇక్కడ నిజామాబాద్ డీసీసీ మోహన్‌రెడ్డి, సర్పంచ్ మానస, నాయకులు ఉన్నారు.

జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు భేష్

- కలెక్టర్, సంబంధిత అధికారులకు జలశక్తి అభియాన్ బృంద సభ్యుల ప్రశంస
- జిల్లాలో పర్యటన

గంభీరావుపేట : నాగంపేటలో ఇంకుడు గుంతను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

కలెక్టరేట్/ ఎల్లారెడ్డిపేట/ గంభీరావుపేట, జనవరి 5 : జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన నీటి సంరక్షణ చర్యలు చాలా బాగున్నాయని జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి గణేష్ బరన్వాల్, బృంద సభ్యులు లక్ష్మీనారాయణ దామోదర్ ప్రశంసించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులను అభినందించారు. జలశక్తి అభియాన్ కింద భూగర్భ జల నీటిని పెంపొందించేందుకు జిల్లాలో చేపట్టిన జల సంరక్షణ పనులను పరిశీలించేందుకు కేంద్రఅధికారుల బృందం జిల్లాలో ఈనెల 4,5 తేదీల్లో పర్యటించింది. పర్యటనలో చివరి రోజైన శుక్రవారం సాయంత్రం జలశక్తి అభియాన్ సభ్యులను సిరిసిల్ల పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులు బాగున్నాయన్నారు. ఫలితంగా భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగిందని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో నక్క శ్రీనివాస్, అదనపు డీఆర్‌డీవో మదన్‌మోహన్, ప్యాకేజీ-9 ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ జానకి, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసద్ అలీబేగ్, ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు. శుక్రవారం జలశక్తి అభియాన్ బృంద సభ్యులు ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్, దుమాల, అర్బన్‌పార్క్ గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్, నర్మాల, నాగంపేట గ్రామాల్లో పర్యటించారు. జల సంరక్షణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఆరు గ్యారెంటీల గురించి తెలుసా?

- దరఖాస్తుదారులతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి శ్రీదేవసేన

ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీలు తెలుసా అని వృద్ధురాలు వజ్రమ్మను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి శ్రీదేవసేన అడిగారు. ఆమె స్కీంల గురించి చెప్పడంతో అభినందించారు. వేములవాడ 25వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సదస్సు పరిశీలనకు శ్రీదేవసేన రాగా, పలువురిని పథకాలపై అడిగి, సమాధానాలు రాబట్టారు.


వేములవాడ : పట్టణంలోని 25వ వార్డు ప్రజా పాలనలో వృద్ధురాలు వజ్రమ్మతో మాట్లాడుతున్న నోడల్ అధికారి దేవసేన

అర్హులందరికీ పథకాలందాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి శ్రీదేవసేన
- ప్రజా పాలన సదస్సుల పరిశీలన

వేములవాడ, జనవరి 5 : రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్క లబ్ధిదారుడికీ అందేలా చూడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి శ్రీదేవసేన అన్నారు. శుక్రవారం ఆమె వేములవాడ మున్సిపాలిటీ పరిధి 25వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సదస్సును కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి పరిశీలించారు. సదస్సులో ఏర్పాటు చేసిన కౌంటర్లు, మౌలిక సదుపాయాలు, వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అనురాగ్ జయంతి నోడల్ అధికారికి వివరించారు. అనంతరం ఆమె దరఖాస్తుదారులతో స్వయంగా మాట్లాడారు. అనంతరం వేములవాడ మండలం రుద్రారంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సదస్సును పరిశీలించారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో పొందుపరుస్తూ ప్రతి అర్జీ దారుడికి తప్పనిసరిగా రసీదు అందించాలని, వారు ఏయే పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాల వద్ద రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ అన్వేశ్, తహసీల్దార్ మహేశ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దరఖాస్తుల వెల్లువ

- ఏడో రోజు 12,458 దరఖాస్తులు

సిరిసిల్ల రూరల్ : రామన్నపల్లెలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపీపీ మానస

రాజన్న సిరిసిల్ల, జనవరి 5 (నమస్తే తెలంగాణ)/సిరిసిల్ల రూరల్/ఇల్లంతకుంట/ఎల్లారెడ్డిపేట : ప్రజాపాలనలో పథకాల కోసం ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో అప్లై చేసుకుంటున్నారు. ఏడో రోజు 12,458 దరఖాస్తులు రాగా, ఇప్పటివరకు 1,50,808 అప్లికేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం వేములవాడ మున్సిపాల్టీ పరిధిలోని 25వ వార్డులో జరిగిన కార్యక్రమాన్ని జిల్లా ప్రజా పాలన నోడల్ అధికారి దేవసేన కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ గౌతమి పూజారిలతో కలిసి సందర్శించారు. ఆరుగ్యారంటీల వివరాలను దరకాస్తు దారులను అడిగి తెలుసుకున్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల, రుద్రంగి మండలం మా నాలలో నిర్వహించిన ప్రజా పాలనలో విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. 23 పంచాయతీలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాల్టీలలోని నాలుగు వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమాలు జరిగాయి.

తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె, రామచంద్రపూర్,సారంపల్లి, తాడూరులో ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, ఏఎంసీ చైర్‌పర్సన్ సరస్వతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, సర్పంచులు అనసూయ, మల్లయ్య, ఎంపీటీసీ స్రవంతి పాల్గొన్నారు..

ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం ప్రజాపాలనలో ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ రామచంద్రం, సర్పంచ్ అమృత ఉన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే జీపీల అభివృద్ధి

కోనరావుపేట, జనవరి 5: బీఆర్ఎస్ హయాంలోనే గ్రామపంచాయతీలు అభివృద్ధి చెందాయని జడ్పీ అధ్యక్షురాలు న్యాలకొండ అరుణ అన్నారు. కొండాపూర్ గ్రామంలో రూ.22లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించగా ప్రారంభించారు. కేసీఆర్ నేతృత్వంలో పల్లెల రూపురేఖలు మారాయని కొనియాడారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సర్పంచ్ మల్యాల దేవయ్య, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, ఎంపీటీసీ మంజుల, పాలకవర్గం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం

- అదనపు కలెక్టర్ పూజారి గౌతమి
- డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ

డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూజారిగౌతమి

కలెక్టరేట్, జనవరి 5 : జిల్లాలో 'ప్రజాపాలన' ద్వారా స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ కోసం నియమించిన ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలనలో తీసుకున్న ప్రతీ ఒక్క దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. దరఖాస్తులను పూర్తి జాగ్రత్తగా, ఎలాంటి తప్పులేకుండా డాటా నమోదు చేయాల్సిన బాధ్యత ఎంట్రీ ఆపరేటర్లపై ఉందన్నారు. అవసరమైన కంప్యూటర్లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆపరేటర్లకు సహాయకులను నియమిస్తామని, కార్యదర్శి లేదా కౌంటర్ల ఇన్‌చార్జిలు ఎవరో ఒకరు డేటాను నమోదు చేసేందుకు సహకరిస్తారన్నారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ డేటా ఎంట్రీ చేసేందుకు బృందాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం నుంచే ఒక్కో డేటా ఎంట్రీ ఆపరేటర్ కనీసం ఐదు దరఖాస్తుల డేటా ఎంటర్ చేయాలని, దాని వల్ల డేటా ఎంట్రీలో ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. దరఖాస్తు ఫారాలు ఎట్టి పరిస్థితుల్లో బయటికి వెళ్లవద్దని, సంబంధిత కార్యాలయంలోనే డేటా ఎంట్రీ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ఆనంద్‌కుమార్, మధుసూదన్, డీపీవో రవీందర్ పాల్గొన్నారు.

కళాశాల టైంలో బస్సులను అదనంగా నడపాలి

కలెక్టరేట్, జనవరి 5 : విద్యార్థులకు సరైన సమయంలో కళాశాలలకు చేరుకునేలా వేళకు బస్సులను నడపాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవిగౌడ్ మాట్లాడుతూ, సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో విద్యార్థులు క్లాసులకు సరైన సమయంలో చేరలేకపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులను నడుపాలని డీఎంను కోరామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా డిపో మేనేజర్ బస్సులను నడుపుతామని చెప్పారన్నారు. ఇక్కడ నాయకులు ఉన్నారు.

నూతన దంపతులకు 'చల్మెడ' ఆశీర్వాదం

రుద్రంగి, జనవరి 5: రుద్రంగిలోని శుభం గార్డెన్‌లో శుక్రవారం జరిగిన ఇప్ప లక్ష్మీరాజిరెడ్డి కుమారుడి వివాహ వేడుకకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూరులను ఆశీర్వదించారు. ఇక్కడ ఎంపీపీ స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ గంగారాం, గ్రామాధ్యక్షుడు కమలాకర్, ప్యాక్స్ డైరెక్టర్ నర్సరెడ్డి, నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి

వేములవాడ, జనవరి 5: పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి రమేశ్ కుమార్ సూచించారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులను తిరుగుతూ విద్యార్థులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించి మాట్లాడారు. పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకత తరగతులు నిర్వహించాలని చెప్పారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారులు శైలజ, పద్మజ, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సీహెచ్ యాదగిరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల, జనవరి 5 : తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ స్టడీ సర్కిల్ కేంద్రాల్లో గ్రూప్ 1,2,3,4 ఫౌండేషన్ కోర్సులకు ఉచిత శిక్షణకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 8 నుంచి ఈనెల 20 వరకు www.tsbc studycircle.cgg.gvo.in ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తుల చేసుకోనే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షల్లోపు ఉండాలని కులం, ఆదాయం ఆధార్‌కార్డుతోపాటు రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అభ్యర్థుల రిజర్వేషన్, డిగ్రీ పరీక్షల పొందిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని వివరించారు. అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 08723-223004, 938188 8746లో సంప్రదించాలని వెంకటస్వామి సూచించారు.

గాయపరిచిన వ్యక్తికి జైలు శిక్ష

వేములవాడ రూరల్, జనవరి 5 : వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన ఎర్రం ప్రవీణ్‌ను 2017లో గాయపరిచిన కేసులో గంగు లక్ష్మీరాజంకు జైలుశిక్ష ఖరారైనట్లు వేములవాడ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ, 2017లో పాత కక్షల నేపథ్యంలో ఎర్రం ప్రవీణ్‌ను గాయపరిచిన కేసులో లక్ష్మీరాజంపై అప్పటి ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణల అనంతరం శుక్రవారం రూరల్ ఎస్ఐ మారుతి, సీఎంఎస్ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుబల్ రమేశ్ సాక్షులను ప్రవేశపెట్టగా గంగు లక్ష్మీరాజంపై నేర నిరూపణ అయింది. వేములవాడ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విక్రాంత్ కోర్టులో నిందితుడు అయిన లక్ష్మీరాజంకు 9 నెలల జైలు శిక్ష, వేయి రూపాయల జరిమానా విధించారు.

రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

సిరిసిల్ల రూరల్, జనవరి 5: తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్‌లో శుక్రవారం రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం భూపతిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా మిట్టపల్లి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, సలహాదారుడుగా మిట్టపల్లి మల్లారెడ్డి, కార్యదర్శిగా మిట్టపల్లి మధుసూదన్‌రెడ్డి, క్యాషియర్‌గా వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర

కోనరావుపేట, జనవరి 5: మామిడిపల్లి గ్రామంలో శ్రీ మహదేవ ఆలయం ఆధ్వర్యంలో, బావుసాయిపేటలో అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శ్రీరాముడి చిత్రపటంతో అక్షింతలను నెత్తిన పెట్టుకుని భక్తుల భజన సంకీర్తనలతో పురవీధుల గుండా ఊరేగించారు. స్వామివారి అక్షింతలను ఇంటింటా అందజేశారు. ఇక్కడ సర్పంచులు కొక్కుల భారత, కెంద గంగాధర్, ఉపసర్పంచ్ రాంరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ విజయ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువతి పెళ్లికి ఆర్థిక సాయం

వేములవాడ రూరల్, జనవరి 5 : వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల పేద యువతి రాచర్ల శ్వేత పెళ్లికి ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు సర్పంచ్ కరుణాకర్, మండలాధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. ఇక్కడ ఆలయ చైర్మన్ గంగరాజు, శేఖర్, శ్రీనివాస్, చందు, రవి, లచ్చిరెడ్డి, రమేశ్ ఉన్నారు.

నేడే శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రతిష్ఠ

- తంగళ్లపల్లిలో ముస్తాబైన మినీ యాదాద్రి
- రూ.50లక్షలతో పునర్నిర్మాణం
- ఈనెల 3నుంచి ప్రారంభమైన మహోత్సవం
- భారీగా తరలిరానున్న భక్తులు

ముస్తాబైన ఆలయం

శ్రీలక్ష్మీ నర్సింహస్వామి విగ్రహాలు

సిరిసిల్ల రూరల్, జనవరి 5: తంగళ్లపల్లిలోని చారిత్రక శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం శనివారం జరుగనున్నది. రూ.50లక్షలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. ఇందులో రూ.12 లక్షలు కేసీఆర్ సర్కార్ అందించగా, దాతల సహాయంతో ఆలయాన్ని ఆధ్యాత్మికత ఉట్టిపడేలా గుట్టపై నిర్మించారు. 1959లోనే గ్రామ శివారులోని గుట్టపై స్వయంభువుగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి వెలిశారు. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి నిత్య పూజలు చేస్తున్నారు. ఆలయాన్ని పునర్నిర్మించి ఆధ్యాతిక శోభను తీసుకొచ్చారు. గుట్టపై యాగశాల, మూడు నామాల ప్రతిమలు, స్వామి వారి కల్యాణోత్సవం, వేడుకల నిర్వహణకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. గుట్టపైకి వెళ్లేందుకు రెండు వైపులా మెట్ల దారిని ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్‌కు, ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన దాతలకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తంగళ్లపల్లిలోని శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవం ఈనెల 3 నుంచి ప్రారంభమైంది. ఈ ఉత్సవాన్ని మయూర గిరి పీఠాధిపతులు జ్యోతిష్య వాస్తుఆగమ శాస్త్ర పండితులు శ్రీమాన్ శ్రీ నమిళికొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నిత్యం అన్నదానం చేస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

కొనసాగుతున్న ఉత్సవాలు

తంగళ్లపల్లిలోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, మండపారాధన, ద్వారాతోరణ పూజ, మూల మంత్ర, మూర్తి మంత్ర హవనములు, మూర్తులకు ఫల,పుష్ప,శయ్యాది వాసములు,నీరాజన మంత్ర పుష్పముల, నిత్య పూర్ణాహుతి చేశారు. హోమంలో గ్రామంలోని దంపతులు పాల్గొన్నారు. ప్రముఖులు, పలు పార్టీల నేతలు, భక్తులు ఆలయాన్ని సందర్శించి, పూజలు చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

- ఎస్పీ అఖిల్ మహాజన్
- ఉత్సాహంగా పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

బ్యాటింగ్ చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

విజేత పోలీసు జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్, జనవరి 5: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం జరిగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన ప్రెస్ క్లబ్ జట్టు 12 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 83 పరుగులు సాధించింది. అనంతరం పోలీస్ జట్టు నిర్ణీత 11 ఓవర్లలో 7 వికెట్స్ కోల్పోయి 84 పరుగులు గెలుపొందింది. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ బహుమతులను ప్రదానం చేసి మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, నిత్యం పని ఒత్తిడిలో ఉండే పోలీసులు, జర్నలిస్టులు ఆటల ద్వారా కొత్త ఉత్సాహాన్ని నింపుకుంటారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్‌రెడ్డి, నాగేంద్రచారి, సీఐ ఉపేందర్, అనిల్‌కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కుమార్, పాత్రికేయులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ రాజీనామా ఆమోదం

వేములవాడ, జనవరి 5: వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మధు రాజేందర్ శర్మ తన పదవికి రాజీనామా చేస్తూ, మున్సి